# ఎన్నెమ్మ కథ

శ్రీమతి మల్లవరపు లక్ష్మీదేవిగారు

[ఈ కథస్నానసమయ్యేవరకు బాలింతరాలికి ప్రతిదినము చెప్పేదురు. ఈకథ చెప్పుటచేత పురిటిగదిచెంతకు దుష్టగ్రహాము లేవియు చేరవనికూడ చెప్పేదురు.]

అనగా, అనగా ఒకఊళ్ళో ఒకబ్రాహ్మణుడు. ఆ బ్రాహ్మణుడికోకూతురు. తల్లి తనకూతురికి ప్రతిరోజు ఒళ్లునలిచి, ఆపిండి ఒకచోట పోస్తూవుండేది. కొన్నాళ్ళకి ఆనలుగుపిండిలోనుంచి ఒకమొక్క పుట్టింది. బ్రాహ్మణుడు, ఆమొక్క పేరు ఎవరైతే చెప్తారో వారికి తనకూతురిని ఇచ్చి పెళ్ళి చేస్తానన్నాడు. ఈసంగతి వాళ్ళఇంట్లో దూడల్నికాస్తూన్న మాలాడు విన్నాడు. విని కొన్నాళ్ళకి పనిమానేసి ఆఊరునుంచి వెళ్ళిపోయాడు. మొక్క పేరు చెప్పేవారు ఎవరూరాలేదు.

ఐదు సంవత్సరాలు పోయాక, యీమాలాడు బ్రాహ్మణుడులాగుతయారై అవూరు వచ్చాడు. వచ్చి యీబ్రాహ్మణింటికి భోజనానికివచ్చాడు. భోజనంచేసి, చెయ్యి కడుక్కుకొనుటకు పెరటిలోకివెళ్ళి, 'ఏం వండోయి! శాస్తుర్లుగారు మీయింట్లో నలుగుపిండి మొక్క మొలిచిందే' అన్నాడు యీమాలబ్రాహ్మణుడు. వెంటనే బ్రాహ్మణుడు సంతోషించి తనకూతురునిచ్చి పెళ్ళి చెయ్యడానికి ముహూర్తంపెట్టాడు. తనకి చుట్టాలెవరూ లేరని, ఆ మాలాడొక్కడే వచ్చి, పెళ్ళిచేసుకున్నాడు.

కూతురికి, అల్లుడికి వేరే ఇల్లుకట్టించి ఇచ్చాడు బ్రాహ్మణుడు. ఈమాలాడు రోజూ సాయంత్రం చీకటిపడినతరువాత తన వేషము తీసివేసి, ఒక గోచీపెట్టుకొని కల్లు పాకలోకివెళ్ళి పూర్తిగాతాగుతూ ఉండేవాడు. కాని యీసంగతి ఎవరికీ తెలిసేది కాదు. కొన్నాళ్ళకి యీమాలాడికి ఇద్దరు పిల్లలుపుట్టారు. ఆపిల్లలు ఎప్పుడూ చెప్పులు ఎత్తుకొచ్చి, కుండపెంకులు తెచ్చి ఆడుకొంటూ ఉండేవారు. ఒకనాడు యీబ్రాహ్మణుడికూతురు నీళ్ళకని బయలుదేరింది, చీకటి పడుతూవుండగాను. తనమొగుడు ముందుగా నడుస్తున్నాడు. కొంతదూరం నడిచాక జందెము బట్టలు తీసేసి ఒక తాటిచెట్టులో పెట్టి, గోచీపెట్టుకొని, చిప్పతీసికొని పాకలోకివెళ్ళడం చూసింది. వెంటనే ఇంటికి తిరిగివచ్చేసింది.

తనపుట్టింటికివెళ్ళి 'నాన్నా, నాన్నా కుక్క ముట్టుకుపోయినకుండకు శుద్ధిఏమి'టని తండ్రినడిగింది. 'నిప్పువేసి తగలెయ్యడమే నమ్మా' అన్నాడు తండ్రి. తిన్నగా ఇంటికి వచ్చేసి, పిల్లలకి తలంటి నీళ్లుపోసి, తను పోసుకొని పిల్లల్ని పడుకోపెట్టింది. నాలుగు కాగడాలు తయారుచేసి, నూనెలోముంచి వెలిగించి, ఇంటికప్పుకి నాలుగువేపులాపెట్టి, తనుకూడా పిల్లలదగ్గిర తలుపులువేసేసి పడుకుంది. కొంతసేపటికల్లా ఇల్లు తగులడి పోయింది. తల్లి, పిల్లలుకూడా ఆమంటలో మాడిపోయారు.

తరువాత యమధర్మరాజుదగ్గరికి వెళ్లింది ఆబ్రాహ్మణపిల్ల; యముడు, నీవు తెలియక మాలాడిని పెళ్లిచేసుకున్నావు. కనుక ఎన్నెమ్మవై, భూమిమీద పురిటిఇళ్ళుకాచుకొని ఉండమని ఆజ్ఞాపించాడు.

599